క్లుప్తంగా

రామన్నగూడెంలో నేడు గడప గడపకు కార్యక్రమం

ఉంగుటూరు: రామన్నగూడెం గ్రామంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు తెలిపారు. ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొంటారని, రామన్నగూడెం, లంక మాలపల్లి గ్రామాల్లో కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

ఘనంగా సప్తాహ మహోత్సవాలు



వెంకటేశ్వరస్వామి సప్తాహ మహోత్సవాలు సందర్భంగా నిర్వహిస్తున్న పూజలు

దెందులూరు: మండలంలోని వేంకటేశ్వర స్వామి సప్తాహ మహోత్సవాల్లో భాగంగా బుధవారం వైభవంగా పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేకాలంకరణ చేశారు. దెందులూరు, శ్రీరామవరం, సత్యనారాయణపురం ఇతర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు సప్తాహ మహోత్సవాల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

యర్రమిల్లిపాడు సర్పంచ్‌కి సత్కారం



సర్పంచ్ శ్రీనివాసరావును సత్కరిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: ఉత్తమ సర్పంచ్ యర్రమిల్లిపాడు సర్పంచ్ తమ్మిన శ్రీనివాసరావును మండల అధికార్లు, సర్పంచులు, ఎంపీటీసీలు స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో సత్కరించారు. తహసీల్దార్ వెంకట రమణ, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఈఓపీఆర్డీ షంషుద్దీన్, ఎన్నికల డీటీ కిరణమయి, సివిల్‌సప్‌లై డీటీ శేఖర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు పుప్పాల గోపి, కొరిపల్లి శ్రీను, వైస్ ఎంపీపీలు విద్యలక్ష్మి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

10 మందికి జరిమానా

భీమడోలు: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న, బహిరంగ ప్రదేశాల్లో అల్లరి చేస్తున్న 10 మందికి స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బుధవారం జరిమానా విధించినట్టు ఎస్సై చావా సురేష్‌కుమార్ తెలిపారు. డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ముగ్గురికి రూ.10 వేలు చొప్పున, గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి న్యూసెన్స్ చేస్తున్న ఏడుగురికి రూ.200 చొప్పున జడ్జి రిషిక్ ఆదిత్య జరిమానా విధించినట్టు పేర్కొన్నారు.


చేబ్రోలులో గొర్రెలకు వ్యాక్సిన్



చేబ్రోలులో గొర్రెలకు వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్యుడు నెహ్రూబాబు

ఉంగుటూరు: పారుడు వ్యాధి రాకుండా 300 గొర్రెలకు చేబ్రోలు ఊరిశివారులో బుధవారం ఉచితంగా వ్యాక్సిన్ వేశారు. ఈ శిబిరాన్ని పశుసంవర్ధక శాఖ జేడీ జి.నెహ్రూబాబు ప్రారంభించారు. పశుసంవర్ధక శాఖ డీడీ టి.గోవిందరాజు, ఐఎస్‌డీపీ ఏడీ (ఏలూరు) లక్ష్మీనారాయణ, భీమడోలు ఏడీ ఐ.సాయిరమేష్, పశువైద్యులు కిషోర్ కుమార్, పి.అశోక్ కుమార్ పాల్గొన్నారు. గోపాలమిత్రలు, సహాయకులు, గొర్రెల పెంపకందార్లు, రైతులు సహకరించారు.

ఆర్థికసాయం అందజేత



పేద విద్యార్థికి ఆర్థికసాయం అందిస్తున్న మానవత ప్రతినిధులు

పెదపాడు: పేద విద్యార్థులు విద్యకు దూరం కారాదన్న సంకల్పంతో మానవత పేదవిద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు మానవత చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడులో ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న అప్పనవీడు గ్రామానికి చెందిన ఎస్ ఠాగూర్‌కు మానవత సంస్థ తరుపున రూ.5వేలు, మానవత కార్యవర్గం రూ.8వేలు అందించారు. పేద విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదువుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవత కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత



ఎంపీడీఓ కార్యాలయ పై అంతస్తును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



గణపవరం ఏఓను గజమాలతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

గణపవరం: తాగునీరు, గృహ నిర్మాణం, జగనన్న కాలనీల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ దండు రాము అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాసుబాబు మాట్లాడుతూ మండల పరిషత్‌కు వివిధ మార్గాల్లో వచ్చిన నిధులను సకాలంలో ఖర్చుచేయాలని సూచించారు. జలజీవన్ మిషన్ పథకంలో మండలానికి రెండో విడతగా మంజూరయిన రూ.3.58 కోట్లతో పైప్‌లైన్ల విస్తరణ, వాటర్ ట్యాంకుల నిర్మాణం, పాతపైపుల స్థానంలో కొత్తవి ఏర్పాటు, శివారుప్రాంతాలకు మంచినీటి సదుపాయం తదితర పనులు చేపట్టాలన్నారు. జగనన్న కాలనీల్లో రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. రబీకి సాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే జలజీవన్ మిషన్ నిధులు రూ.2.50 కోట్ల పనులు పూర్తి చేశామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరనాథ్‌రాజు తెలిపారు. మండలంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రారంభించామని మండల వైద్యాధికారి సంతోష్, మనబడి నాడునేడు పనులన్నీ పురోగతిలో ఉన్నాయని ఎంఈఓ పుచ్చల శేషు తెలిపారు. ఫిబ్రవరి నుంచి ఆక్వాజోన్‌లో సబ్సిడీ విద్యుత్ అందించనున్నట్టు ఫిషరీస్ అధికారి చెప్పారు.

కార్యాలయ భవనంపై అంతస్తు ప్రారంభం

రూ.25 లక్షలతో మండల పరిషత్ కార్యాలయ భవనంపై అంతస్తులో నిర్మించిన సమావేశ మందిరం, సిబ్బంది గదులను ఎమ్మెల్యే వాసుబాబు జెడ్పీటీసీ, అధికారులతో కలిసి ప్రారంభించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామంలోనే అన్నిరకాల పనులు పూర్తిచేసుకోవచ్చన్నారు. ఎంపీపీ అర్ధవరం రాము మాట్లాడుతూ ఎమ్మెల్యే వాసుబాబు సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.

ప్రజాభిమానమే గొప్ప అవార్డు

అంకితభావంతో పనిచేసే అధికారులకు అవార్డులు వెతుక్కుంటూ వస్తాయని, ప్రజల ఆదరణ పొందడమే అన్నింటికన్నా గొప్ప అవార్డు అని ఎమ్మెల్యే వాసుబాబు అన్నారు. జిల్లాస్థాయి ఉత్తమ అధికారులుగా అవార్డు అందుకున్న ఎంపీడీఓ జ్యోతిర్మయి, మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి ప్రసాద్‌లను మండల పరిషత్ సిబ్బంది, ఆర్బీకే సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు గజమాలలు, దుశ్శాలువలతో ఎమ్మెల్యే చేతులమీదుగా సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు సలాది దుర్గా రత్నకుమారి, నీతిపూడి వీరమ్మ, జిల్లా వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, మండల రైతు సలహా సంఘం చైర్మన్ కె.జగపతిరాజు, వైఎస్సార్‌సీపీ మండల బాధ్యులు పుప్పాల చినబాబు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ దండు రాము, తహసీల్దార్ కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ నిర్మాణం వ్యతిరేకిస్తూ గ్రామసభ తీర్మానం



రైల్వే ఏడీఈ సంతోష్‌కుమార్‌కు తీర్మానాన్ని అందజేస్తున్న పారిశ్రామికవేత్తలు

దెందులూరు: దెందులూరు– శ్రీరామవరం రహదారిలో ఉన్న దెందులూరు రైల్వేగేటు స్థానంలో రైల్వేశాఖ అండర్ పాస్ నిర్మిస్తామంటూ అభిప్రాయాలు తెలపాలని కోరారు. బుధవారం దెందులూరు సచివాలయం-1లో గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ ప్రతిపాదన చెప్పగానే సమీప గ్రామ ప్రజలు లేచి అండర్‌పాస్ నిర్మాణం వద్దు, ఫ్లెఓవర్ నిర్మించాలంటూ కోరారు. ఎటువంటి పరిస్థితుల్లో అండర్‌పాస్ నిర్మాణం అంగీకరించబోమని, ఫ్లెఓవర్ నిర్మాణం ద్వారానే రైతులకు, ప్రజలకు, ప్రయాణీకులకు, అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గతంలోనే ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి రైల్వే అధికారులకు వినతిపత్రాలు అందచేశామన్నారు. ఫ్లైఓవర్ నిర్మించాలని ప్రజలు, పారిశ్రామికవేత్తలు తీర్మానించారు. అన్ని గ్రామసభల తీర్మానాలు ఏకం చేసి రైల్వే అధికారులకు అందజేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య, పారిశ్రామికవేత్తలు కోటగిరి శ్రీనివాసరావు, కలపాల చంద్రశేఖర్ (బుజ్జి), వైఎస్సార్‌సీపీ దెందులూరు గ్రామ అధ్యక్షుడు పోకల రాంబాబు, ఎంపీటీసీ పీ.శేషారత్నం, గ్రామ కార్యదర్శి యహోషువా, వీఆర్‌ఓలు సాల్మన్‌రాజు, అనిరుధ్, అన్ని గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు జేజేలు



మహిళకు పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని ఎమ్మెల్యే వాసుబాబు అన్నారు. బుధవారం ఉంగుటూరు మండలం కొల్లేరు పంచాయితీ పరిధి వెంకటకృష్ణాపురం గ్రామంలో గడప గడపక మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. వాసుబాబు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పథకాల ద్వారా వారికి అందిన లబ్ధి బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ అర్హులందరికీ నవరత్న పథకాలను అందజేస్తున్నట్టు చెప్పారు. ఆక్వా రంగానికి ప్రభుత్వం విద్యుత్ రాయితీతో చేయూత ఇచ్చిందన్నారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.15 లక్షలతో జలజీవన మిషన్‌లో వేసిన పైపులైన్‌ను, రూ.16 లక్షలతో ఏర్పాటుచేసిన ట్రాన్సుఫార్మరును వాసుబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మరడ మంగరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి పుప్పాల గోపి, ఉపసర్పంచ్ మురళి, సొసైటీ చైర్‌పర్సన్ యెలిశెట్టి బాబ్జి, గ్రామ నాయకులు కొరిపల్లి శ్రీనివాసురావు, ఎంపీటీసీ సభ్యులు పంతులు వెంకన్న, భాస్కరావు, నక్కా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో అవకతవకలు

పెదవేగి: మండలంలో 30 పంచాయతీల్లో 2021-2022 సంవత్సరానికి జరిగిన ఉపాధి హామీ పనులపై మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సామాజిక ప్రజా బహిరంగ విచారణ జరిగింది. బాపిరాజుగూడెంలో పీల్డ్ అసిస్టెంట్ హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న వారి పేర్లు మస్తర్‌లో చూపించి కరువు నిధులు స్వాహా చేసినట్టు తేలింది. పాతూరి చెరువు పనుల్లో 700 క్యూబిక్ మీటర్ల కొలతల్లో తేడా చూపి నిధులు కాజేశారని, పెళ్లై గ్రామం నుంచి వెళ్లిపోయిన మహిళల పేర్లు మస్తర్‌లో చూపించి కూలి డబ్బులు స్వాహా చేశారు. ఇరిగేషన్ చెరువులో 2వారాలు చేసిన పనులకు చెల్లించిన పేమెంట్‌లకు ఆధారాలు లేవని విచారణలో వెలుగు చూసింది. తాళ్లగోకవరం గ్రామంలో జరిగిన అక్రమాలపై కూలీలకు పీల్డ్ అసిస్టెంట్ మధ్య వివాదం తలెత్తి పీల్డ్ అసిస్టెంట్ అక్రమాలు బయట పెట్టారు. కవ్వగుంట గ్రామంలో జరిగిన లక్షలాది రూపాయల కరువు పనులకు సంబంధించిన రికార్డులు మాయమయ్యాయి అని తేలింది. వేగివాడలో చేయాల్సిన కరువు పనులను అప్పటి టిఏ సహకారంతో కె కన్నాపురం పీల్డ్ అసిస్టెంట్ వేగివాడ మస్తర్ల పై కే. కన్నాపురం గ్రామంలో చేయించి వేగివాడకు చెందిన 580 మంది కూలీల కడుపు కొట్టి అక్రమాలకు పాల్పడ్డారని విచారణలో బహిర్గతమైంది. విజయరాయిలో మృతి చెందిన వారి పేర్లు మస్తర్లలల్లో చూపి పేమెంట్ చేశారు. హౌసింగ్ పనుల్లో 40 రోజులు అధనంగా మరో 20 రోజులు ఎస్‌ఐసిలో మరో 50 రోజులు నిబంధనలు అతిక్రమించి పీల్డ్ అసిస్టెంట్ పేమెంట్ చేసుకున్నట్టు తేలింది. గ్రామంలో ఒక మహిళ ఇల్లు కట్టకుండా కట్టినట్టు చూపి పేమెంట్ చేశారని, ఒక చెరువులో వారం రోజులు పనులు చేయకుండా పేమెంట్‌లు చేశారని తేలింది. చక్రాయగూడెంలో ఒక విద్యుత్ ఉద్యోగి పేరు, ఆశా వర్కర్ ,అంగన్‌వాడి టీచర్‌లను కూడా కరువు పనులు చేయక పోయినా చేసినట్టు చూపి పేమెంట్‌లు చేసి పీల్డ్ అసిస్టెంట్లు అవినీతికి పాల్పడి ఉపాధి హామీ పథకం గొప్పతనాన్ని జిల్లా అధికారుల కళ్లు గప్పి కోట్ల రూపాయల దుర్వినియోగానికి పాల్పడటంపై డ్వామా పీడీ రాంబాబు బాధ్యులైన టీఏలు, పీల్డ్ అసిస్టెంట్ల నుంచి రికవరీ పెట్టామని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, ఏపీడీ పురుషోత్తమరావు, ఎండీఓ రాజ్ మనోజ్, ఏపీఓ హేమలత పాల్గొన్నారు. ఈ విచారణలో తాళ్లగోకవరం టీఏ పై గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో రాజు పొలాల్లో రైతులకు తెలియకుండా పనులు చేయకుండా చేసినట్టు మస్తర్లు వేసి సొమ్ములు కాజేశారని రైతులు కూడా అధికారులకు ఫిర్యాదు చేయడం విశేషం. ఈ సంఘటన పై పూర్తి స్థాయి విచారణ చేయిస్తామని అప్పుడే అసలు నిజాలు వెలుగులోకొస్తాయని పీడీ రైతులకు సర్ది చెప్పారు.

సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం



కైకరంలో విష్ణు పారాయణం చేస్తున్న మహిళలు

ఉంగుటూరు: కైకరంలో సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణం 108 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో గీతామృత వాహిని, సీతారామ గీతార్చన సత్సంగాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ఆలయ వంశపారం పర్యధర్మకర్త ఎగ్గిన శేషయ్యదొర, ప్రముఖ ఆధ్యాత్మి వేత్త డాక్టర్ జటావల్లభుల సాయారామం అర్చకులు కిరణ, గతామృత తత్సంగం అధ్యక్షుడు కొచ్చర్ల కోట శ్రీనివాసులు పర్యవేక్షించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భీమడోలు: ఏలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి సలాది సత్యనారాయణ (63) మృతి చెందారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ తెలిపారు. భీమడోలు జంక్షన్‌కు చెందిన సత్యనారాయణ ఈనెల 19వ తేదీ తెల్లవారుజామున రహదారిపై వాకింగ్ చేస్తుండగా వెనుక నుంచి మోటార్ బైక్ తో ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన సత్యనారాయణను ఏలూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతూ మృతి చెందారు.

తోటగూడెం ఆర్‌బీకేలో తనిఖీ



తోటగూడెం ఆర్‌బీకేను తనిఖీ చేస్తున్న అధికారులు

పెదపాడు : రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జరుగుతున్న తీరును పౌర సరఫరా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. బుధవారం పెదపాడు మండలంలోని తోటగూడెం, వసంతవాడ, నాయుడుగూడెం, సత్యవోలు, సకల కొత్తపల్లి రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసారు. ఈసందర్భంగా ఆర్‌బీకేల్లో ధాన్యం కొనుగోలు జరుగుతున్న తీరు ఎంత మేర కొనుగోలు చేసారు, ఇంకా ఎంత మేర కొనుగోలు చేయాల్సి ఉందన్న విషయాలను తనిఖీ చేసారు. కేంద్రాల్లో నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో తోటగూడెం వ్యవసాయ సహాయకుడు అజయ్, ఆయా గ్రామాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందాలి

ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి



వసంతకుమార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఉంగుటూరు: అర్హులందరికీ పథకాలు అందేలా కృషి చేయాలని ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అన్నారు. బుధవారం నిర్వహించిన స్థానిక మండల పరిషత్ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గోపినాథపట్నం, కాగుపాడు గ్రామాలకు ప్రధాన మంత్రి జాతీయ యోజన పథకం క్రింద కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి రూ.25 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయన్నారు. అమూల్ కేంద్రాలకు తొమ్మిది గ్రామాల్లో భవనాలను నిర్మించనున్నట్టు చెప్పారు. నాచుగుంట, నారాయణపురం, ఉంగుటూరు, కై కరం గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో ఆర్బీల నిర్మాణానికి రూ.4 లక్షలు మంజూరయ్యాయన్నారు. మంచినీటి పైపుల ఏర్పాటు, డ్రెయిన్ల నిర్మాణాలకు రూ.50 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. 17 శాఖలకు సంబందిచిన సమీక్షలు చేశారు. తొలుత మాజీ మంత్రి వట్టి వసంతకుమార్ చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. గొప్పనాయకుడిని కోల్పాయమని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీడీఓ ప్రేమాన్విత, తహసీల్దార్ వెంకట రమణ, వైస్ ఎంపీపీలు సింగలూరి సూర్యనారాయణ, మేడవరుపు విద్యలక్ష్మి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు బాబ్జి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పుప్పాల గోపి, ఈఓపీఆర్డీ షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వసంతకుమార్ మృతి తీరని లోటు



వసంతకుమార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పేర్ని నాని తదితరులు

భీమడోలు: ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి వట్టి వసంతకుమార్ మృతి రాష్ట్రానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురంలోని వసంతకుమార్ స్వగృహంలో బుధవారం ఆయన చిత్రపటానికి మచిలీపట్నం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ నేత గోకరాజు రామం, ఉన్నతాధికారి చెరుకూరి శ్రీధర్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు. వసంతకుమార్ తండ్రి వట్టి వెంకట రంగపార్థసారధి, సోదరుడు వట్టి రమేష్, కుమార్తు పవన్‌లను పరామర్శించారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ రాజకీయాల్లో నిస్వార్థ సేవ చేసి అందరి మన్ననలు పొందిన వసంతకుమార్ లాంటి వ్యక్తి అరుదుగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్థాయిలో నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి



శిక్షణలో మాట్లాడుతున్న ఏపీఎం సురేష్‌కుమార్

భీమడోలు: డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఏపీఎం పి.సురేష్‌కుమార్ అన్నారు. విజన్ బిల్డింగ్‌పై మండల స్థాయిలో స్థానిక ఐకేపీ కార్యాలయంలో జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మూడు రోజుల శిక్షణ బుధవారం ముగిసింది. యూనిట్ల స్థాపన, నిర్వహణ, లక్ష్యాల సాధనలో తీసుకోవాల్సిన మెలకువలపై అవగాహన కల్పించారు. ఏపీఎం సురేష్‌కుమార్ మాట్లాడుతూ సభ్యులు రుణాలను వ్యక్తిగత అవసరాలకు కాకుండా నెలవారీగా అదనపు ఆదాయం వచ్చేలా జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తొలిదశలో జీవనోపాధుల మిషన్ పరిధిలోకి తొమ్మిది మండలాలను తీసుకొచ్చినట్టు చెప్పారు. సంఘాలు పొందే ఆర్థిక పరిపుష్టిని వివరించారు. కార్యక్రమంలో సీసీ కృష్ణకుమారి, సీతామహాలక్ష్మి, గ్లోరి, వరలక్ష్మి, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌లకు అవార్డులు



గణపవరం లయన్స్ సభ్యులను అభినందిస్తున్న దృశ్యం



అవార్డు అందుకుంటున్న చేబ్రోలు క్లబ్ అధ్యక్షుడు

గణపవరం: సామాజిక సేవా కార్యక్రమాల అమలులో ప్రతిభ చూపిన గణపవరం లయన్స్ క్లబ్ జిల్లా స్థాయిలో ఉత్తమ క్లబ్‌గా ఎంపికైంది. ఈ మేరకు మంగళవారం తణుకు లయన్స్ ఆడిటోరియంలో 2021-22 సంవత్సరం లయన్స్ జిల్లా అవార్డుల ప్రదానోత్సవంలో జిల్లా ఉత్తమ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా క్లబ్ అధ్యక్షుడు త్రొవ్విడి సత్యనారాయణ మూర్తి, ఉత్తమ రీజియన్ చైర్మన్‌గా వెల్లంకి నరేష్‌లకు ఇంటర్నేషనల్ ప్రతినిధులు అవార్డులు అందించినట్టు క్లబ్ అధ్యక్షుడు చవ్వా రవికుమార్ బుధవారం తెలిపారు.

చేబ్రోలు లయన్స్ క్లబ్‌కు అవార్డు

ఉంగుటూరు: చేబ్రోలు లయన్స్ క్లబ్‌కు జిల్లా స్థాయి ఎక్సెలెన్స్ అవార్డు లభించింది. ఈ అవార్డును తణుకులో క్లబ్ అధ్యక్షుడు శీతాల సత్యనారాయణ జిల్లా గవర్నరు దామెర రంగారావు చేతులు మీదుగా అందుకున్నారు. రీజియన్ చైర్మన్ పుట్టా విజయశ్రీ జోన్ చైర్మన్ వంకిన ప్రతాప్‌లు అభినందించారు.

పంచాయతీ తీర్మానంపై అసత్యప్రచారానికి చర్యలు తప్పవు

దెందులూరు: ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులందరూ కలిసి గ్రామ పంచాయతీ అభివృద్ధి సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాన్ని అసత్యం, గౌరవించని వారిపై చర్యలు తీసుకుంటామని రామారావుగూడెం గ్రామ సర్పంచ్ పర్వతనేని శ్రావణి అన్నారు. తీర్మానం నెంబర్ 103లో గ్రామ పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీల్లో కొత్తగా నిర్మించుకున్న ఇళ్లకు సొంత స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లకు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న చెరువుల్లో మట్టిని పునాదుల్లో తోలుకోవడానికి గ్రామ పంచాయతీ ఆమోదించింది. వాస్తవాలు తెలుసుకోకుండా, పంచాయతీ తీర్మానాన్ని పట్టించుకోకుండా అసత్యప్రచారం చేస్తున్న వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

వైభవంగా అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు

దెందులూరు: గాలాయగూడెంలోని అచ్చమ్మపేరంటాలమ్మ తల్లి ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో బుధవారం ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి వ్రతాలు ఘనంగా చేశారు. అమ్మవారికి ఆలయ అర్చకులు విశేషాలంకరణ చేశారు. సత్యనారాయణస్వామి వ్రతం అనంతరం ప్రదక్షిణ, ప్రత్యేక పూజలు చేశారు.

పింఛన్ల పంపిణీ

పెదవేగి: మండలంలో జరుగుతున్న పింఛన్ల పంపిణీని ఎంపీడీఓ రాజ్‌మనోజ్ కవ్వగుంట వంగూరు గ్రామాల్లో బుధవారం పర్యటించారు. వలంటీర్లు పింఛన్‌లను లబ్ధిదారులకు అందిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ఉదయం 6 గంటల నుంచే వలంటీర్లు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడంతో ఎంపీడీఓ వలంటీర్లను ప్రత్యేకంగా అభినందించారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బడ్జెట్

భీమడోలు: కేంద్ర బడ్జెట్ సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు బుధవారం అన్నారు. కోట్లానుకోట్ల మందికి మేలు చేసే ఐసీడీఎస్, ఉపాధి హామీ, జాతీయ ఆరోగ్య మిషన్, విద్య, ఉపాధి రంగాలకు బడ్జెట్‌లో నిధులు పెంచలేదని ఆరోపించారు. రెండో వైపు ప్రజల సంపదను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేలా ఉందన్నారు. దీంతో బ్యాంకులు, ఎల్‌ఐసీలు, రోడ్లు, పోర్టులను సైతం అమ్మకానికి పెట్టడం దేశద్రోహమన్నారు. ఆత్మనిర్భర్ భారత్ పేరుతో దేశాన్ని అమ్మడం సిగ్గు చేటని పేర్కొన్నారు. నిరుద్యోగం, పేదరికం, రైతుల ఆత్మహత్యలు ఆపేందుకు ఎలాంటి చర్యలు లేవన్నారు. ప్రభుత్వ సంస్థలను అంబానీ, ఆదానీలకు అమ్మడంతో ఉన్న శ్రద్ధ భారతీయులకు మేలు చేసే చర్యలు శూన్యమని వివరించారు.

ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పూర్తిచేయాలి



గుడిపాడులో ప్రభుత్వ భవనాలను పరిశీలిస్తున్న ఎంపీడీఏ నిర్మలజ్యోతి

పెదపాడు: మండలంలోని గ్రామ సచివాలయ భవనాల నిర్మాణం పూర్తి చేయాలని పెదపాడు ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి కాంట్రాక్టర్లకు సూచించారు. మండలంలోని గుడిపాడు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మలజ్యోతి మాట్లాడుతూ పెదపాడు మండలంలో 22 గ్రామ సచివాలయాల పరిధిలో నిర్మాణంలో ఉన్న భవనాలను పూర్తి చేయాలని సూచించారు. గ్రామ సచివాలయ భవనాలతోపాటు ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్లు, సచివాలయ మరుగుదొడ్లు పూర్తి చేయాలని సూచించారు. వడ్డి కార్పొరేషన్ డైరక్టరు ఘంటసాల ప్రభాకరరావు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు జయమంగళ రామ్మోహనరావు పాల్గొన్నారు.

నేడు పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక ఆరాధన శిక్షణ

దెందులూరు: దెందులూరు ఆర్‌సీఎం చర్చిలో గురువారం ఆర్‌సీఎం పాఠశాలల విద్యార్థులకు ఆధ్యాత్మిక శిక్షణ, పుస్తకాలు, పెన్నుల పంపిణీ జరుగుతుందని ఆర్‌సీఎం ఏలూరు పీఠం డిప్యూటీ జనరల్ మేనేజర్ దెందులూరు పారిష్ క్రిస్టు అమ్మన్‌రాజా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీఎం పాఠశాలల విద్యార్థులు, ఉపదేశీయులు పాల్గొన్నాలని ఆయన కోరారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

దెందులూరు, ఉంగుటూరు
9912220559
90102 23729
Office mail : tpgadvt@gmail.com